

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

మూడు దశాబ్దాలకుపైగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా విశేష సేవాలు అందించిన ఆడారి తులసీరావుగారి మరణం బాధాకరం. కుటుంబసభ్యులకు సానుభూతి.



వాతావరణం

32° ⌄24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

శని 33° | ఆది 33° | సోమ 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# కథ అడ్డం తిరిగింది!

## టిడిపి శ్రేణుల్లో పెరిగిన కసి, పట్టుదల

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును వేధింపులకు గురిచేసేందుకు అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. కుప్పం పర్యటనను అడ్డుకునేందుకు ప్రభుత్వం రాత్రికిరాత్రి తీసుకు వచ్చిన జీవో పార్టీ శ్రేణులలో కసి, పట్టుదల రగిల్చింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు అన్నీ అప్రమత్తమై ప్రభుత్వంపై సమరశంఖం పూరించాయి. కుప్పం పర్యటన ప్రారంభించిన తొలిరోజే చంద్రబాబు ప్రచార వాహనాన్ని సీజ్ చేసి దానిలోని సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబుకు స్వాగతం చెప్పేందుకు సైతం పార్టీ శ్రేణులు

“ నాపై రాళ్ళు వేయాలని చూడకు. వాటితో నేను ఇల్లు కట్టుకుంటా. నన్ను కాల్చాలని చూడకు. ఆ నిప్పుతో నేను దీపం వెలిగించుకుంటా. అని ఒక కవి అన్న మాటలు ప్రస్తుతం చంద్రబాబు విషయంలో సరిగ్గా సరిపోతాయి. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలన్నీ బెడిసి కొడుతున్నాయి.

వెళ్లకుండా ఆటంకాలు సృష్టించారు. పార్టీ శ్రేణులు మరింత పట్టుదలతో పోలీసు ఆంక్షలను ఛేదించుకుంటూ ముందుకు సాగాయి. ఈ పరిణామం కార్యకర్తలు, మహిళలలో మరింత పట్టుదల పెంచింది. దీంతో వారంతా పెద్ద సంఖ్యలో చంద్రబాబును చూసేందుకు వెళ్లారు. ఎప్పుడూ ఇళ్ళలోనుంది బయటకు రాని మహిళలు, వృద్ధులు సైతం చంద్రబాబు వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ పరిణామంతో చంద్రబాబు వెనుకంజ వేయకుండా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో ఇంటింటికీ కాలినడకన వెళ్లారు. అదేవిధంగా తన ప్రచార వాహనాన్ని పోలీసులు సీజ్ చేయటంతో గురువారం ఉదయం తాను బసచేసిన అతిథిగృహం నుంచి కార్యకర్తల సమావేశం జరుగనున్న ప్రాంగణం వరకు పాదయాత్రగా వెళ్లారు. పాదయాత్రలో చంద్రబాబు వెంట జనం వెల్లువలా తరలివచ్చారు. సాధారణంగా రోడ్ షో జరిగిన దానికంటే కొన్ని రెట్లు అధికంగా ప్రజలు చంద్రబాబు వెంట అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు సాగారు. ఇదంతా వివిధ మాధ్యమాల ద్వారా గమనిస్తున్న ప్రజానీకం చంద్రబాబు పట్టుదల చూసి ఆశ్చర్యపోయారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమను కష్టాల కడలి నుంచి ఒడ్డుకు చేర్చగలిగే ఏకైక నాయకుడు చంద్రబాబే అన్న భావన వారిలో మరింత బలపడింది. చంద్రబాబు రోజంతా కుప్పం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల మధ్యనే గడిపారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

చంద్రబాబు సభలకు వస్తున్న స్పందన వైసిపిలో వణుకు పుట్టిస్తుందా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 94% | 3% | 3% |

రేపటి ప్రశ్న : రాష్ట్రం కోసమే నా పోరాటం అన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?

**చైతన్య దీపిక**



# రాష్ట్రం కోసమే నా పోరాటం: చంద్రబాబు

నా పోరాటం పార్టీ కోసం కాదు. ప్రజలకోసం. రాష్ట్రం కోసం. అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. కుప్పం పర్యటనలో వున్న చంద్రబాబు గురువారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ముసుగులో రౌడీలు చేసే అరాచకాలు అంతమయ్యేవరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులన్నీ కాలగర్భంలో కలిసిపోక తప్పదని హెచ్చరించారు. ఈవిధమైన ఉన్మాద చర్యల కారణంగా పార్టీ శ్రేణుల్లో మనో నిబ్బరం, కసి, పట్టుదల పెరుగుతుందని చెప్పారు. తప్పుచేసిన వారందరిపైనా ప్రైవేటు కేసులు పెట్టి, న్యాయ, ప్రజాపోరాటం చేస్తామని తెలిపారు. నిజం నిప్పులాంటిది అని, అది తప్పుచేసిన వారిని దహించక మానదని పోలీసులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కొత్త సొబగులతో **చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం ఆధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


రాష్ట్రీయం పేజీ 7



జగన్‌కు ఓటమి భయం: అందుకే చీకటి జీవో

ప్రజావాణి పేజీ 9



జగన్ ఒక ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి: బోండా ఉమ

చైతన్యరథం పేజీ 14



భయంతోనే జీవో నెం 1 : ఆర్ శ్రీనివాసరెడ్డి

ప్రత్యేకం పేజీలు 15,16



భగ్గుమన్న టిడిపి శ్రేణులు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ముఖ్యమంత్రి జగన్ విడుదల చేసిన జీవో ఉద్యమాలను అణిచివేసేలా ఉంది. దాన్నే చంద్రబాబుపై ఉపయోగిస్తున్నారు. టిడిపి ప్రచారాలను అడ్డుకుంటున్నారు.
>
> \- చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ మంత్రి



ఇదెక్కడి న్యాయం

స్పందించండి

## చీకటి జీఓలకు నిరసనగా టిడిపి బైక్ ర్యాలీ

పలాస నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గౌతు శిరీష ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీఓలకు నిరసనగా టిడిపి నేతలు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో స్వేచ్ఛ, స్వాతంత్రాలు కరువయ్యవని. అర్ధరాత్రి జీవోలు తెచ్చి ర్యాలీలకు సమావేశాలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ఇది ఖాయం

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి: లక్ష్మీదేవి

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గుండ లక్ష్మీదేవి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను కుప్పంలో అడ్డుకోవడాన్ని బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఖండించారు. సిక్కోలు జిల్లాలో వివిధ ప్రాంతాలలో టిడిపి నేతలు నిరసనకు దిగారు.

తెలుసుకోండి

## నియంతలకే నియంతగా మారిన జగన్

నియంతలకే నియంతగా సీఎం జగన్ మారారని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు విమర్శించారు. బుధవారం రాత్రి బొండపల్లి మండలసముదాయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఒకటి ప్రతులను దహనం చేసి నిరసన తెలియజేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సభలు, రోడ్డు షోలకు వస్తున్న జనాన్ని చూసి జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక పోతున్నారని అన్నారు.



# బాబును అడ్డుకోవడం వైసిపి పిరికిపంద చర్య

\- వ్యక్తిగత ప్రయోజనాలకోసమే జీఓ నెం.1

\- మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి

సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే జీవో నెం.1 జారీ చేశారని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఎద్దేవా చేశారు. నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. గతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్షతో జీఓ తెచ్చారని విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షాల నోరెత్తకుండా చేయాలనే జీఓ నెం.1 తెచ్చారని విమర్శించారు. సీఎం జగన్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి విమర్శించారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు అసలు సభలు పెట్టకూడదని, సమావేశాలు నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దుర్మార్గమని కోరాడ రాజబాబు విమర్శించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అవసరమైన భద్రత కల్పించకుండా ప్రజల ప్రాణాలు బలిగొంటున్నది ప్రభుత్వం కాదాని ప్రశ్నించారు. లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జీఓ నెం.1 అమలు వైసిపి నిరంకుశ పాలనకు నిదర్శనం

కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకుగాను విశాఖపట్నం స్థానిక డైమండ్ పార్కు వద్ద బుధవారం రాత్రి టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. అధికార వైసిపి జీవో నెంబర్ 1 అమలు చేయడం వారి నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి గెలుపు ఖాయమన్నారు.

ఆశాభావం

## చంద్రబాబు సీఎం అవడం ఖాయం

ఈ పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని లలిత కుమారి అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లాలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.



LISTEN

విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసనలో జీఓ కాపీలను తగలబెడుతున్న టిడిపి నాయకులు బండారు, పల్లా, తదితర నాయకులు, కార్యకర్తలు



## జనాలను చూసి ఓర్వలేకే ప్రభుత్వం జీఓల జారీ

సమావేశాల్లో అపశృతి జరిగితే సభలను ఆపేస్తారా, మద్యం తాగి చనిపోతే అమ్మకాలను నిలిపేస్తారా, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణాలను ఆపుకుంటారా అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మిడి సంధ్యారాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రమాదంలో ఏదైనా అవయవం దెబ్బతింటే మందేస్తారు తప్ప, మనిషిని చంపుకోరని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తీరు పైవిధంగానే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ సమావేశానికి లక్షలాదిగా తరలివస్తున్న జనాలను చూసి ఓర్వలేక సమావేశాల్లో జరుగుతున్న ప్రమాదాలను సాకుగా చూపి టిడిపి సమావేశాలపై నిషేధాన్ని విధించారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు రోడ్ షో, కుప్పం సభలపై ఆంక్షలను విధించిన రాష్ట్ర ప్రభుత్వం, రాజమండ్రిలో జగన్ చేసింది ఏమిటన్నారు. ముఖ్యమంత్రి సమావేశాలకు లేని అడ్డు, చంద్రబాబు నాయుడి సమావేశాలకు ఎందుకన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదు. ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. అడ్డూఅదుపు లేకుండా నిత్యావసరాలు పెరిగినా పట్టించుకోవడం లేదు.
-నిమ్మల రామానాయుడు, పాలకొల్లు ఎమ్మెల్యే



# ధాన్యం కొనుగోలు చేసే వరకు ధర్నా విరమించేది లేదు: ఎమ్మెల్యే రామరాజు

-ప్రధాన రహదారిపై రైతుల ధర్నా
-మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే మంతెన

రైతులు తీసుకెళ్లిన ధాన్యాన్ని కాళ్ల మండలం సీసలి గ్రామంలోని రైస్ మిల్లు యజమానులు తిరస్కరించంతో ఐ భీమవరానికి చెందిన వరి రైతులు విజయవాడ నుండి భీమవరం వచ్చే అంతర్ రాష్ట్ర రహదారిపై ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు స్థానిక రైతు నాయకులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసుకుంటామని హామీ ఇచ్చేంతవరకు దీక్షను విరమింపచేసేది లేదని రైస్ మిల్లు వద్ద బైఠాయించారు.



LISTEN

నిరసన కార్యక్రమంలో భూపతి రాజు తిమ్మరాజు, నగేష్ రాజు, బండారు వేణు, వాసు, గుండాబత్తుల నాగేశ్వరావు, మండల నాయకులు తోట హరిబాబు, కటిరెడ్డి శీను, నూకల తాతయ్య, నౌకట్ల రామారావు, రైతులు, తదితరులు.

## తుగ్లక్ జీవోలతో ప్రతిపక్షాలను అడ్డుకోవడం అసాధ్యం

భీమవరం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించి జగన్ సర్కార్ తీసుకు వచ్చిన జీవో-1 కాపీ ప్రతులను దహనంచేశారు. సమావేశంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీమవరం నియోజవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు కుప్పం పర్యటనను పోలీసులతో అడ్డుకుంటూ టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడదం అన్యాయమని అన్నారు. తుగ్లక్ జీఓలతో ప్రతిపక్షాలను అడ్డుకోవడం అసాధ్యమని డిమాండ్ చేశారు. చీకటి జీవోలతో ప్రతిపక్షాల గొంతు నొక్కడమే అన్నారు.

అక్రమం

### జీవో-1తో అడ్డుకోవడం తగదు

కుప్పంలో జరుగుతున్న చంద్రబాబు నాయుడు పర్యటనను జీఓ-01 పేరుతో అడ్డుకోవడంపై గన్ని వీరాంజనేయులు నిరసన వ్యక్తం చేశారు. భీమడోలు సంత పేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి, జీఓ-1 రద్దు చేయాలన్నారు.

ఐక్యత

### టిడిపి విజయానికి కార్యకర్తలు కష్టించి పనిచేయాలి

మొగల్తూరు మండలం టౌన్ కార్యాలయంలో గుబ్బల నాగరాజు అధ్యక్షతన బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ పార్టీ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులతో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంపై చర్చించారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరు రామరాజు పాల్గొన్నారు. నర్సాపురం పట్టణంలో తెలుగుదేశం పట్ల ప్రజల స్పందన ఎక్కువగా ఉందని అన్నారు.ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, అందుకు తగిన గుర్తింపు తెలుగుదేశం పార్టీ ఇస్తుందని పేర్కొన్నారు.



LISTEN

భీమవరంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన చీకటి జీవోలకు నిరసనగా జీవో ప్రతులను దహనం చేస్తున్న సీతారామలక్ష్మి, నారాయణమ్మ, టిడిపి నాయకులు

సంక్షిప్తం

ఐక్యత

### పేదల ఇబ్బందులు తొలగాలంటే టిడిపి రావాలి

సామర్లకోట రూరల్ మండలం జి.కొత్తూరులో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అధ్యక్షతన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జి. కొత్తూరులో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో రాజప్ప మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

బుద్ధి చెబుదాం

### కుప్పం పర్యటన అడ్డుకోవడం దుర్మార్గం

చంద్రబాబు కుప్పం పర్యటనను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడంపై భీమవరంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించే హక్కు ఉందని, పోలీసులు ఆటంకాలు కల్పించడం తగదన్నారు. చంద్రబాబు పర్యటనలకు ప్రజాధరణ పెరుగుతుందనే అక్కసుతోనే సభలను అడ్డుకోవడమని విమర్శించారు.

నిరంకుశం

### పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన: ఆరిమిల్లి

తణుకు మండలం దువ్వ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య రాష్ట్రంలో ఉన్నామా లేక రౌడీ పరిపాలన రాష్ట్రంలో ఉన్నామా అని ప్రశ్నించారు.

కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? గౌతమ్‌సవాంగ్‌ను మించిపోయి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారు.

- వర్ల రామయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శి



సంక్షిప్తం

ఆవేదనతో

## విజయవాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జగన్ అరాచక, విధ్వంసకర పాలనతో రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కరువయ్యాయని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా గురువారం విజయవాడ వన్‌టౌన్‌లోని 50వ డివిజన్‌లో టీడీపీ నాయకులు పర్యటించారు. డివిజన్ అధ్యక్షుడు కుప్పల గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాళ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రహంతో

## రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా ప్రభుత్వ విధానాలు

హౌస్ అరెస్టులతో ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్నారని టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు మండిపడ్డారు. జగన్ వచ్చాక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరసనలు చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డగించిన పోలీసుల వైఖరికి నిరసనగా బందరులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయాలని నాయకులు నిర్ణయించారు. అయితే, పోలీసులు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు.

ఆందోళనతో

## పరిపాలనా విధానం తెలియని ప్రభుత్వమిది

పరిపాలనా విధానం తెలియని జగన్ ప్రభుత్వంలో సిమెంట్, ఇసుక, ఇనుము రేట్లు పెరగడం వల్ల భవన నిర్మాణ రంగం, దానికి అనుబంధంగా ఉన్న ఇతర రంగాలు కుదేలై కార్మికులు రోడ్డున పడ్డారని టీడీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన తిరువూరులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజాస్వామ్య గొంతు నొక్కేందుకే వైసిపి ప్రభుత్వ అర్ధరాత్రి చీకటి జీవోలు

ఆగ్రహం

ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, రోడ్ షోలు నిర్వహించ రాదంటూ సీఎం జగన్ అర్ధరాత్రి చీకటి జీవో జారీ చేయడం దారుణమని టీడీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు స్థానిక పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటలో పర్యటించారు. టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయట పడుతుందనే అక్కసుతోనే కక్షపూరితంగా జీవోను తెచ్చారన్నారు. టీడీపీ హయాంలో ఐదేళ్లలో 19 లక్షల పెన్షన్లు పెంచితే, జగన్ వచ్చాక మూడున్నరేళ్లలో కేవలం 10 లక్షలే పెంచారని, చాలావరకు తొలగించారన్నారు. చంద్రబాబు సభలను, లోకేశ్ పాదయాత్రను ఆపాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కందుకూరు ఘటనలో వైసిపి కుట్రకోణం ఉందని, ఉద్దేశపూర్వకంగా తోపులాట సృష్టించారని అనుమానం వ్యక్తం చేశారు.

హితవు

## ప్రతిపక్ష సభలకు రక్షణ కల్పించాలి

జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ రక్షణ కల్పించారని శ్రీరామ్ రాజగోపాల్ గుర్తు చేశారు. ప్రతిపక్ష సభలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.




LISTEN

కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని, జీవో నెంబర్ 1ను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో విజయవాడలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం విజయవాడలోని వన్‌టౌన్ 50వ డివిజన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి బయల్దేరిన టీడీపీ బృందం

మండిపాటు

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు

అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి పాతరేస్తున్న జగన్ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని టీడీపీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకు నిరసనగా అవనిగడ్డలోని అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద టీడీపీ నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, జగన్ నియంతృత్వ ధోరణికి జీవో నెంబరు 1 ఉదాహరణ అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరమే పత్రికలు, ఛానళ్లు, సోషల్ మీడియాపై విషం చిమ్ముతూ జీవో 2430ను తెచ్చిన జగన్ జాతీయ ప్రెస్ కౌన్సిల్ వద్ద మొట్టికాయలు తిన్నారని గుర్తుచేశారు. చంద్రబాబు, లోకేశ్‌కు వస్తున్న ఆదరణ చూసి, విపక్షాల గొంతు నొక్కడానికి రోడ్లపై ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకుండా జీవో తెచ్చారన్నారు. పరదాలు, ఐరాన్ రాడ్లు, బారికేడ్ల పక్కన నక్కి పరిపాలన చేసిన జగన్ నేడు జీవోల చాటున దాక్కుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత కనిపించకుండా ఉండేందుకు ఇలాంటి జీవోలు తెస్తున్నారన్నారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రజల దగ్గరకు వెళ్లేహక్కు ప్రతీ పార్టీకి ఉంది. త్వరలో నారా లోకేశ్ చేపట్టే యువగళం కార్యక్రమానికి ప్రభుత్వం జడిసి ఇలాంటి జీఓలు తెరపైకి తెచ్చింది.

– బొల్లినేని రామారావు, ఎమ్మెల్యే, ఉదయగిరి



ఇదేం పాలన

సంఘీభావం

## కందుకూరులో టీడిపి శ్రేణుల నిరసన

రోడ్లపై ర్యాలీలు, సభలను నిషేధిస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ని వ్యతిరేకిస్తూ టీడిపి శ్రేణులు గురువారం కందుకూరు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

న్యాయమేనా?

## చంద్రబాబు రోడ్‌ను అడ్డుకోవడం దుర్మార్గం: ఇంటూరి

టీడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుప్పంలో నిర్వహిస్తున్న రోడ్ షోను అడ్డుకోవడం దుర్మార్గపు చర్యని టీడిపి నెల్లూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ తీవ్రంగా ఖండిచారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమల్లో ఉందా లేక వేరే రాష్ట్రంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ కొత్త జీవోలు తీసుకొచ్చారని అన్నారు.

తెలుసుకోండి

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం: ముత్తముల అశోక్

గిద్దలూరులో టీడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కుప్పంలో మాజీ సీఎం చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తుందని రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగ నడుస్తోందని అన్నారు.



LISTEN

ప్రభుత్వ జీవో నెం.1 ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ గూడూరు క్లాక్ టవర్ సెంటర్, అంబేద్కర్ వద్ద చింపేసిన జీఓ ప్రతులు. సునీల్ కుమార్, నేతలు పాల్గొన్నారు.

# బాలినేని, ఆయన కుమారుడు దోచుకుతింటున్నారు: దామచర్ల

అడ్డగోలు

అభివృద్ధిని పూర్తిగా విస్మరించారనీ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తయిన పనులను కూడా ఈ నాలుగేళ్లలో పూర్తిచేయలేకపోయారనీ, బాలినేని, ఆయన కొడుకూ ఇద్దరూ దోచుకుంటున్నారు' అని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలు-కొత్తపట్నం రోడ్డులో ఉన్న బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి వద్ద 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో పాల్గొన్నారు. ముందుగా ఆయన వంతెన వద్ద ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించారు. డైవర్షన్ రోడ్డులో వాహనాలపై వెళుతున్న వారిని దామచర్ల పలకరించారు. బస్సులో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడారు.

సూటి ప్రశ్న

### మిగిలిన పనులైనా పూర్తి చేస్తారా?

తండ్రీకొడుకులు దోపిడీలో దిట్టలుగా మారారని దామచర్ల విమర్శించారు. కనిపించిన స్థలాలను ఆక్రమించుకుంటున్నారని, ధనార్జన ధ్యాసలో ప్రజా సేవను పూర్తిగా విస్మరిం చారని ధ్వజమెత్తారు. మిగిలిన పనులైనా పూర్తి చేస్తారా అని ప్రశ్నించారు.

నాలుగేళ్లుగా వంతెన పూర్తి కాకపోవ టంతో వారు పడుతున్న ఇబ్బందు లను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. కారుమంచి-మోటుమాల రోడ్డును వేశామని, ఈతముక్కల రోడ్డులో, వెంగ ముక్కలపాలెం రోడ్డులో వంతెనలు పూర్తి చేశామన్నారు. కొత్తపట్నం రోడ్డులో బకింగ్‌హాం కాలువపై రూ.18కోట్లతో చేపట్టిన వంతెన నిర్మాణం 80శాతం పూర్తయిం దన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీలో మంత్రిగా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి మిగిలిన కొద్దిపను లను కూడా పూర్తిచేయలేక పోయారంటూ విరుచుకుపడ్డారు. ఒక్క బ్రిడ్జి అయినా కట్టారా అని ప్రశ్నించారు.



LISTEN

మార్కాపురం పట్టణ టీడిపి ఆధ్వర్యంలో, మార్కాపురం పట్టణం, 13వ వార్డ్‌లోని 45, 46వ బూత్‌లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలి: నెలవెల సుబ్రహ్మణ్యం

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల టీడిపి అధ్యక్షుడు కృష్ణయ్య, క్లస్టర్ ఇంచార్జ్, ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి అధ్యక్షతన పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడులో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇందార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలు పంచారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని రాబోయే ఎన్నికలలో టీడిపికి అండగా ఉండాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టీడీపీ అధినేత చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి సీఎం జగన్‌కు భయం పట్టుకుంది. జీవో నెంబరు 1తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనుకుంటున్నారు.
- జీసీ జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

ఆగ్రహం

### ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చారు

కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకు నిరసనగా, జీవో నెంబరు 1కు వ్యతిరేకంగా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అలాగే, జీవో నెంబరు 1 కాపీలను దహనం చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చాక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చారని నాయకులు మండిపడ్డారు.

పోరాటం

### చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే

చంద్రబాబుకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఓర్వేలేకే అమలు చేయడానికి వీల్లేని చట్టాలను తీసుకొస్తున్నారని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కుప్పంలో చంద్ర బాబు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గురువారం పామిడి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ నిరసన ర్యాలీ చేపట్టారు. చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తీర్మానం

### శ్రీసత్యసాయి జిల్లా టిడిపి బీసీ కమిటీ సమావేశం

టీడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి అధ్యక్షతన పార్టీ బీసీ విభాగ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, డివిజన్ స్థాయి, బీసీ అనుబంధ కమిటీలు, సాధికార సమితి రాష్ట్ర, జిల్లా కన్వీనర్లు పాల్గొన్నారు. బీసీ కమిటీలను ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని తీర్మానించారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, నాయకులు వెంకటప్రసాద్ పాల్గొన్నారు.



LISTEN

జీవో నెంబరు 1ను రద్దు చేయాలని కోరుతూ గురువారం ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జీవో ప్రతులను తగలబెడుతున్న టిడిపి నాయకులు

సమరానికి సై

### తిరుపతిలో టిడిపి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకు, జీవో నెంబరు 1కు వ్యతిరేకంగా గురువారం తిరుపతిలో నిరసన కార్యక్రమం జరిగింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, తిరుపతి కార్పొరేటర్, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ, మహిళలు, యువత, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనలకు వస్తున్న ప్రజాదరణ చూడలేకే చీకటి జీవోలు

**ప్రభుత్వంపై శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి మండిపాటు**

చంద్రబాబు ర్యాలీలకు, సభలకు వస్తున్న ఆదరణ చూసి సీఎం జగన్ గుండెల్లో వణుకు మొదలైందని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి అన్నారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు కుప్పం పర్యటనను ఆడుకోవడాన్ని నిరసిస్తూ ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి జీవో నెంబర్ 1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాత రాజారెడ్డి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిఎం జగన్‌కు బ్రిటీష్ వారి బుద్ధులొచ్చాయన్నారు. అందుకే బ్రిటీష్ చట్టాలకు బూజు దులిపి అర్ధరాత్రి జీవో నెంబరు 1 తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నా రని మండిపడ్డారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకు న్నారు సరే. మరి విజయన గరంలో ముఖ్యమంత్రి ఎలా పర్యటించారని ప్రశ్నించారు. సిఎం జగన్, పోలీసుల దయాదాక్షిణ్యాలతోనే సభలు పెట్టుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మునుపెన్నడూ చూడలేదన్నారు.

> **స్పష్టీకరణ**
>
> ### టిడిపినే రాష్ట్రానికి ప్రత్యామ్నాయం
>
> వైసిపి పనైపోయిందని, టిడిపినే రాష్ట్రానికి ప్రత్యామ్నాయం అని జనం నమ్ముతున్నారని. అందుకే పెద్ద ఎత్తున తరలిస్తున్నారని వంగాల శివరామిరెడ్డి అన్నారు. పోలీసులు పాలకుల కోసమే పనిచేస్తున్నట్టు ఉందన్నారు.



LISTEN

జీవో నెంబరు 1ను వ్యతిరేకిస్తూ హిందూపురం లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు, కార్యకర్తలు

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్ని అరాచకాలకు పాల్పడినా నీపై ప్రజావ్యతిరేకత తగ్గదు. చంద్రబాబు గారికి జనాదరణ ఇంకా పెరుగుతూనే ఉంటుంది. 35 ఏళ్లుగా కుప్పం నీలాంటి కుట్రదారులని ఎంతోమందిని చూసింది.
– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి




LISTEN

విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియచేస్తున్న టీడీపీ కార్యకర్తలు. అనంతరం జీవో ప్రతులను తగులబెట్టారు.

ధర్నా

## జీవో నెం 1ను రద్దు చేయాలంటూ ధర్నా

మడకశిర పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ కూడలి వద్ద టీడీపీ శ్రేణులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో 1ని వెంటనే రద్దు చేయాలంటూ జీఓ కాపీని చూపుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసనలు వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు. ప్రభుత్వానికి ఒక జీవో ప్రతిపక్షాలకు ఒక జీఓనా అంటూ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ సర్కిల్ కూడలి వద్ద డౌన్ డౌన్ సీఎం. చేతకాని సీఎం అంటూ నినాదాలు చేశారు.



అంతిమ ఘడియలు

# జగన్‌కు ఓటమి భయం: అందుకే చీకటి జీవో

చంద్రబాబు సభలకు జన స్పందనతో వణుకు
జీవో అధికార పార్టీ నేతలకు వర్తించదా ?

చంద్రబాబు సభలకు లభిస్తున్న ప్రజాదరణతో జగన్‌లో ఓటమి భయం మొదలైందని, ఆ భయం నుంచి పుట్టిందే జీవో నెం 1 అని టీడీపీ ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, ఏఎస్ రామకృష్ణ, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బి.రామ్ భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలోని విలేకరులతో వారు మాట్లాడారు. ప్రతిపక్ష నేత సభల్లో కనిపించని పోలీసులు చీకటి జీవో పేరుతో అడ్డుకోవడానికి మాత్రం ముందు ఉంటున్నారని విమర్శించారు. కుప్పంలో చంద్రబాబును అడ్డుకున్న పోలీసులకు నందిగామలో ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ ర్యాలీ కనిపించలేదా అని ప్రశ్నించారు. 40 లక్షల మంది పసుపు సైన్యం రోడ్డుపైకి వస్తే ఈ పోలీసులు ఏం చేయగలరని ఆయన అన్నారు. పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జీవో తెచ్చామని అంటున్నారు. అసలు ఆ చట్టానికి ఉన్న విశ్వసనీయత ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సభలు, సమావేశాలను అడ్డుకోవడానికి వస్తున్న పోలీసులు ప్రజలను నియంత్రించడానికి భద్రతా చర్యలు చేపట్టడానికి ముందకు రావడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎప్పుడు బయటకు వచ్చినా 1500 నుంచి 2000 మంది దాకా పోలీసులు పహారా కాస్తున్నారు. ఇటువంటి ముఖ్యమంత్రికి ప్రతిపక్ష నేత సభలకు వచ్చే వేలాది ప్రజలను నియంత్రించడానికి, భద్రత కోసం ఎంత మంది పోలీసులు పంపాలో తెలియదా అని ప్రశ్నించారు. కందుకూరు, గుంటూరు దుర్ఘటనలు రెండూ కూడా ప్రభుత్వ వైఫల్యమేనని, పోలీసుల చేతకాని తనం వల్లే జరిగాయని వారు ఆరోపించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబును అడ్డుకోవడానికి ఈ రెండు దుర్ఘటనలను సీఎం జగన్ సాకుగా చూపుతున్నారని పేర్కొన్నారు. తన సభలకు వచ్చే జనం పారిపోతుండంతో అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి కందకాలు తవ్విస్తున్నాడని విమర్శించారు. ఈ ఘటనలతో సీఎం జగన్‌లో ఈర్ష్యా ద్వేషాలు పతాక స్థాయికి చేరాయని అన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూ, డ్రగ్స్ మాఫియాల ఆగడాలతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని ఆరోపించారు.

అపహాస్యం

## చీకటి జీవోలతో ప్రజాస్వామ్యం అపహాస్యం

పలమనేరు పట్టణంలోని పద్మశ్రీ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన జీవో నెం. 1 ప్రతులనునిప్పుపెట్టి గురువారం నిరసన తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వం చీకటి జీవోలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను అడ్డుకోవడం దారుణమని విమర్శిందారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, గ్యాస్ నాగరాజు, మదన్, శ్రీధర్, మా భాష, సుధాకర్, వెంకటరమణ, అస్లాం, భాస్కర్, శీను, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ

పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో రాష్ట్ర టిడిపి ఇచ్చిన పిలుపుమేరకు జి. వి. ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండ పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్వర్యములో గురువారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, అధికార పార్టీ విడుదల చేసిన జీవో నెం. 1 ప్రతులను దగ్ధం చేశారు. వినుకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలు దేరి శివయ్య స్థూపం వద్ద నిరసన తెలియజేశారు.

# రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చిన జగన్: ధూళిపాళ్ల

రాష్ట్రాన్ని అప్పులమయంగా ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. రాష్ట్రం అప్పుల మయం, యువతకు ఉద్యోగాలు , కార్మికులకు ఉపాధి, ఉద్యోగులకు జీతాలు , వృద్ధులకు పింఛన్లు , మహిళలకు భద్రత కల్పించలేని అసమర్థ ప్రభుత్వం వైఖరి మీద నిరసనగా పొన్నూరు పట్టణ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బాగంగా 21 వ వార్డు రోటరీ క్లబ్, ముబారక్ వీధి ప్రాంతాలలో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలు సేకరించటం జరిగింది.



LISTEN

పొన్నూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ధూళిపాళ్ల పాల్గొన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1959



నేడు ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్ జన్మదినం. 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందారు.

వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

శుక్రవారం, 6 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1983 రాష్ట్రంలో వరదల నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి ఎన్టీఆర్

## సంక్షేమంపై అబద్ధాల పుట్ట

ఒక అబద్ధాన్ని పదేపదే చెబితే నిజం అయిపోతుందన్నది జగన్ సర్కార్ నమ్మకమేమో. అందుకే సీఎం జగన్ ఒక అబద్ధం చెబితే మంత్రులు కూడా అదే పనిగా ఆ అబద్ధాన్ని అదే పనిగా ప్రచారం చేస్తుంటారు. చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలను తక్కువ చేసి చూపించటానికి, తమ ప్రభుత్వం గొప్పగా చేసిందని ఆర్భాటాలు పలకడం వైసిపి సర్కారుకు అలవాటుగా మారింది. సామాజిక పెన్షన్లపై జరుగుతున్నది ఇదేనన్నది నిర్వివాదాంశం. చంద్రబాబు హయాంలో 39 లక్షల మందికే మాత్రమే పెన్షన్లు ఇచ్చారని ప్రకటనలు గుప్పిస్తుంటారు. వైసిపి ప్రభుత్వం సామాజిక పెన్షన్ల సంఖ్యను 64 లక్షలకు తీసుకువెళ్లిందని బహిరంగ సభల్లో, అధికారులతో జగన్ జరిపే సమీక్ష సమావేశాల్లో అంటుంటారు. రాష్ట్ర విభజన జరిగాక ఏపీలో పెన్షన్ల సంఖ్య 35. 52 లక్షలు గా ఉండేది. 2019లో వాటి సంఖ్య 54 లక్షల చేరింది. అంటే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక పెన్షన్ల సంఖ్యను మరో 19 లక్షలు పెంచారు. అంచలంచెలుగా సామాజిక పెన్షన్ల సంఖ్య 54 లక్షలకు చేరింది. జగన్ సర్కార్ వచ్చాక వయోపరిమితి పెంచినా కూడా కొత్త పెన్షన్లు 10 లక్షలు దాటలేదు. అంతే కాదు ఎన్నికల ప్రచార సమయంలో పెన్షన్ల విషయంలో ఇచ్చిన మాటను జగన్ పూర్తిగా తప్పారు. తాను అధికారంలో వస్తే పెన్షన్ల మొత్తాన్ని పెంచుతామని ఓటర్లను నమ్మించారు,అధికారంలోకి వచ్చాక వాయిదా రూపంలో ఇస్తామని సరిపుచ్చారు. దీనివల్ల సామాజిక పెన్షన్ దారులు బాగా నష్టపోయారు.

## సచివాలయ సిబ్బంది మరో సంకటం

రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో నాడు నేడు పథకం అమలు చేస్తున్నారు. ఇందులో విద్యాకమిటీలు, హెడ్మాస్టర్లకు భాగస్వామ్యం కల్పించారు. ఇంతవరకు బాగానే ఉంది ఇప్పుడు ఈ పనుల పర్యవేక్షణ బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించారు. మధ్యాహ్నం భోజన పథకం, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం వంటి వాటిపై సమాచారం పంపాలని సర్కార్ ఆదేశించింది. ఇందుకోసం పలు యాప్ రూపొందించింది. సచివాలయంలో రెగ్యులర్ అయిన హెడ్మాస్టర్లది గెజిటెడ్ హోదా. రికార్డు అసిస్టెంట్ స్కూల్ లోకి వచ్చి తన అనుమతి లేకుండా ఇవన్నీ చేయగలుగుతారా ఈ విషయంలో సచివాలయ సిబ్బందికి కూడా ఇబ్బందిగా మారింది. దీని వల్ల కలహాలు రేగడం మినహా ప్రయోజనముండదు.

## అంబేద్కర్ స్ఫూర్తికి జగన్ కత్తిపోట్లు




అంచా అయ్యేశ్వరరావు

భారత రాజ్యాంగం ద్వారా అన్ని కులాలు, వర్గాలకు సమానత్వం కల్పించాలన్నది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయం. ముఖ్యంగా శతాబ్దాలుగా, తరతరాలుగా వివక్షకు, అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాలకు సాధికారత కల్పించి వారిని ఇతరులతో సమానంగా చేయాలన్నది ఆయన కల. ఈ ఆశయ సాధనకు ఆయన ఎంచుకున్న మార్గం ప్రజాస్వామ్యం.

ప్రజాస్వామ్యం అనేది కేవలం పరిపాలనకు మాత్రమే సంబంధించిందికాదు.. అది బహుళార్థసాధక సామాజిక నిర్వహణ కోసం అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏ దేశ చరిత్రలో లేనివిధంగా 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే భారత పౌరులందరికీ ఓటు హక్కు కల్పించబడింది. సమసమాజ స్థాపనకు మన దేశం వేసిన తొలి గొప్ప అడుగు ఇదే. దీని ద్వారా అందరికీ గళమెత్తి తమ హక్కుల కోసం నినదించే అవకాశం కలిగింది. ఆ మహనీయుని ఇట్టి మహత్తర స్ఫూర్తికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెన్నుపోటు కాదు నేరుగా కడుపులోనే కత్తులు దించుతున్నాడు. నూతన సంవత్సర వేళ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఆర్.టి-1 ఒక తాజా నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ఈ చీకటి చట్టం ఉద్దేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కుని హరించటమే. గత మూడున్నరేళ్లుగా దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలపై నిరంతరం జరుగుతూ వస్తున్న దాడుల నేపథ్యంలో ఈ తాజా చీకటి ప్రక్రియ జగన్ రెడ్డి వికృత మానసికతకు పరాకాష్ట. దళితులపైనే దళిత వివక్ష వ్యతిరేక చట్టాల ప్రయోగం, గుండు గీయించడం వంటి పలు అమానుష, అవమానకర చర్యలు, వారి స్థలాలను, ఆస్తులను బలవంతంగా లాక్కోవడం వంటి పలు చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తూ వస్తున్నారు. జగనన్న కాలనీల పేరుతో దళితులను ఊళ్లకు దూరంగా, నివాసయోగ్యంకాని ప్రాంతాలకు తరలించే సామాజిక కుట్ర జగన్ మనస్తత్వానికి దర్పణం. దళితులకు, గిరిజనులకు నిర్దేశించిన సబ్ ప్లాన్ ల కోట్లాది రూపాయల నిధుల దారి మళ్లింపు ఈ వర్గాల పట్ల ముఖ్యమంత్రికి ఎటువంటి సానుభూతి లేదని స్పష్టం చేస్తోంది. దళిత కాలనీల్లో ఉంటేనే విద్యుత్ సబ్సిడీ ఇస్తామన్న నిబంధన ద్వారా ఈ వర్గాలను ప్రధాన స్రవంతికి దూరం చేసే కుట్రను కూడా చూశాం. ప్రజాస్వామ్యం ఖూనీ అయితే తీవ్రంగా నష్టపోయేది బడుగు, బలహీన, పేద వర్గాలే. నిరంతరం దోపిడీకి గురవుతున్న ఈ తాడిత, పీడిత వర్గాలు సమిష్టిగా తమ హక్కుల కోసం ఉద్యమించకూడదని జగన్ తెచ్చిన తాజా చీకటి చట్టం ఈ వర్గాలకు ఒక హెచ్చరిక.

WATCH

LISTEN

చైతన్యరథం

https://www.telugudesam.org/

# ప్రజావాణి



నియోజకవర్గంలో పర్యటించడానికి ఎమ్మెల్యేకు అనుమతి కావాలా.
ప్రతిపక్షాల గొంతు నొక్కడానికే జగన్ చీకటి జీవోలు తీసుకువచ్చారు.
జగన్ ఓటమి భయానికి ఈ చీకటి జీవోలే నిదర్శనం.
- రామ్మోహన్‌నాయుడు, ఎంపి

## ఏమన్నారంటే



### కుట్ర ప్రకారమే పర్యటనలో అలజడులు: ఆనందబాబు

కుట్ర ప్రకారమే చంద్రబాబు పర్యటనలో అలజడులు సృష్టిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి నాయకులు నక్కా ఆనందబాబు అన్నారు. అంబేద్కర్ సాక్షిగా జగన్ పతనం మొదలయిందన్నారు. రాష్ట్రంలో విలువలు లేకుండా ప్రజాపాలన సాగుతోందని, స్టేట్ టెర్రరిజం అమలుచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. ఆర్టికల్ 19కి జీవో 01 విరుద్ధమని విమర్శలు గుప్పించారు. కొంతమంది పోలీసు అధికారులను చూసి బాధేస్తోందన్నారు. పోలీసులు కూడా తమకు ఏమిటీ ఈ కర్మ అంటూ బాధపడుతున్నారన్నారు. తక్షణమే జీవో నెం1 ఉపసంహారం చేసుకోవాలని డిమాండ్ చేశారు.



### జగన్ ఒక ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి: బోండా ఉమ

జగన్ ఒక ఫెయిల్యూర్ సిఎం అని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా అన్నారు. టిడిపికి పెరిగిన ఆదరణ చూసి జగన్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి కుట్రలకు కందుకూరు, గుంటూరు తొక్కిసలాట సంఘటనలో ప్రజలు బలై పోయారని వైసిపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 175కి 175 వస్తాయన్నప్పుడు ఎందుకు చంద్రబాబును ఆపారు. జీవో వచ్చాక రాజమహేంద్రవరంలో 4 కిలోమీటర్లు ర్యాలీ ఎలా చేశారంటూ ప్రశ్నించారు. ఇంకో నాలుగు నెలల్లో జగన్ ఇంటికి వెళ్లిపోతాడని, అధికారులు మీ సర్వీస్ రికార్డులు పాడు చేసుకోవద్దని హితవు పలికారు. జీవో 1కు వ్యతిరేకంగా అన్ని సంఘాలు, పార్టీలతో కలిసి పోరాటం చేస్తామన్నారు.



### చీకటి జీవో కోసమే అమాయకులు బలైపోయారు: ఉమా

సిఎం జగన్ చీకటి జీవో తీసుకురావడం కోసమే కందుకూరు, గుంటూరులో అమాయకులు చంపబడ్డారని మాజీ మంత్రి దేవినేని ఆరోపించారు. కొంత మంది పోలీసులు పోస్టింగ్‌ల కక్కుర్తిపడి జగన్ వత్తాసు పలుకుతున్నారన్నారు. యువనేత తలపెట్టిన 'యువగళం' పాదయాత్రను అపడానికే ఈ చీకటి జీవో అని విమర్శించారు. చంద్రబాబు సభలకు వచ్చిన జనాన్ని చూసి కుట్ర ప్రకారమే జీవోలు తీసుకొచ్చారన్నారు. జగన్ కుట్రలకు కందుకూరు, గుంటూరులలో అమాయకులు చనిపోయారరన్నారు. ఇవి ముమ్మాటికి వైసిపి హత్యలే అన్నారు. ఎంత మందిని చంపడానికి 30 ఏళ్ల పాలన కావాలని ప్రశ్నించారు. జీవో రద్దుకు ఎంతవరకైనా వెళ్తామన్నారు.



### 'యువగళం'కు జడిసి చీకటి జీవో తెచ్చారు: గద్దె రామ్మోహన్

నారా లోకేశ్ ఈనెల 27 ప్రారంభం కాబోయే 'యువగళం'కు జడిసి చీకటి జీవో తీసుకొచ్చారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ప్రజల దగ్గరకు వెళ్ళేహక్కు ప్రతీ పార్టీకి ఉందన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గం 14వ డివిజన్ అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో 1 కాపీలను ఎమ్మెల్యే తగులబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చీకటి జీవో కనుక తాము ఈ జీఓను తగులబెడుతున్నామన్నారు. జీఓ-1 ను రద్దు చేయాలని, తక్షణమే నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పులివెందులలో గెలిచి బోణీ చేయగలరా అంటూ గద్దె రామ్మోహన్ సవాల్ విసిరారు.

## ఇదేం ఖర్మ



LISTEN

పాలకొండలో టిడిపి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జ్ జయకృష్ణ అధ్వర్యంలో స్థానిక యాలం కూడలి అంబేడ్కర్ విగ్రహం దగ్గర కళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన కార్యక్రమం



LISTEN

పలాస నియోజకవర్గం ఇంచార్జ్ తెలుగుదేశం నాయకురాలు గౌతు శిరీష ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోలకు నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి కార్యకర్తలు.

# ఎస్పీ, డిఎస్పీలపై చర్యలు తీసుకోండి

### - డిజిపికి లేఖలో చంద్రబాబు డిమాండ్

కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన చిత్తూరు జిల్లా ఎస్పీ, పలమనేరు డిఎస్పీలపై చర్యలు తీసుకోవాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు డిజిపికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలో కుప్పం ప్రజల కష్టసుఖాలను తెలుసుకునేందుకు మూడురోజుల టూర్ ఏర్పాటు చేసుకున్నానని అందుకు అణుగుణంగా పోలీసులకు సంభందిత అధికారులకు ముందే తెలియజేశామని ఆయన లేఖలో పేర్కొన్నారు. టూర్‌కు సంబందించిన అన్ని వివరాలతో పలమనేరు డీఎస్పీకి దరఖాస్తు చేశామని అన్నారు. కానీ జీవో నెం 1 ప్రకారం తన టూర్‌కి అనుమతులు నిరాకరిస్తున్నారని, ప్రత్యామ్నాయ ప్రదేశం చూపడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఆశ్చర్యకరంగా చిత్తూరు ఎస్పీ పలమనేరు డిఎస్పీ ఆదేశాలతో తన ప్రచార రథాన్ని, మైక్ సిస్టమ్ ఉన్న మరో వాహనాన్ని అక్రమంగా తీసుకువెళ్లి గుడుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారని ఆయన వివరించారు. గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకుంటామన్న విన్నపాన్ని సైతం పోలీసులు తోసిపుచ్చారని ఆయన పేర్కొన్నారు. పలమనేరు డిఎస్పీ తన నోటీసులో పేర్కొనట్లు ఆప్రదేశాలు రహదారులపై కూడా లేవని అన్నారు. గ్రామ సభలను నిర్వహించుకోవడానికి గ్రామాలు అనుకూలమైనవని, సురక్షితమైనవని ఆ లేఖలో తెలిపారు. తనకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, రూల్స్ పాటించకుండా పోలీసులు అనవసర గందరగోళం సృష్టించారని ఆయన అన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసుల బనాయించారని, సరైన కారణాలు లేకుండా ప్రజలపై లాఠీ చార్జి చేశారని ఆయన ఆరోపించారు. తప్పుడు వాగ్దానాలు చేసి 3 గంటలపాటు నడిరోడ్డుపై నిలబెట్టిన సంఘటనను చూస్తుంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏవిధంగా పని చేస్తుందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. తన నియోజకవర్గ ప్రజలతో సమావేశమయ్యేందుకు తగిన అనుమతులు ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

వాట్సాప్ గతేడాది తొలగించిన 'మల్టీపుల్ చాట్ సెలక్షన్' ఫీచర్‌ను తిరిగి పరిచయం చేయనుంది. త్వరలోనే 'సెలెక్ట్ చాట్స్' పేరుతో డెస్క్‌టాప్ యాప్ యూజర్లకు అందుబాటులోకి తీసుకురానుంది.



# మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం విండోస్ 7, 8 అప్‌గ్రేడ్ తప్పనిసరి

ఇది కంప్యూటర్ యుగం. ప్రతి ఇంటికి ఒక కంప్యూటర్ కానీ, ల్యాప్‌టాప్ కానీ ఖచ్చితంగా ఉంటుంది అనడం అతిశయోక్తి కాదు. కాలానికి అనుగుణంగా కంప్యూటర్లలో చాలా అప్‌డేట్స్ వస్తూనే ఉన్నాయి. టెక్నాలజీని ఫాలో అయ్యేవారు అయితే ఎప్పటికప్పుడు వారి కంప్యూటర్‌ను అప్‌డేట్ చేసుకుంటూ ఉంటారు. కంప్యూటర్‌ను అప్పుడప్పుడు వాడేవారు కొంతమంది అప్‌డేట్ చేయరు. అలాంటి వారి కంప్యూటర్లలో కచ్చితంగా ఓల్డ్ ఓస్ అయిన విండోస్ 7, 8 ఉంటుంది. అయితే తాజాగా మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుతం విండోస్ 7, విండోస్8.1 ఉపయోగిస్తున్న యూజర్లు విండోస్ 10కు అప్‌డేట్ చేసుకునేందుకు కంప్యూటర్ సెట్టింగ్స్‌లో అప్‌డేట్స్‌లోకి వెళితే విండోస్ అప్‌డేట్ ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి విండోస్ 10 అప్‌డేట్ చేసుకోవచ్చు. తర్వాత సిస్టమ్‌ను రీస్టార్ట్ చేయాలి. తర్వాత మీ ఓఎస్ విండోస్ 10కి అప్‌డేట్ అయినట్లు చూపిస్తుంది.




విండోస్ ఓఎస్ వెర్షన్‌లకు మైక్రోసాఫ్ట్ తన సపోర్ట్‌ను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విండోస్ 7, 8 ఓఎస్‌లను ఉపయోగిస్తున్న యూజర్లు వెంటనే తమ ఓఎస్ విండోస్ 10కు అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. జనవరి 10 తర్వాత ఓఎస్‌లకు సంబంధించి మైక్రోసాఫ్ట్ విడుదల చేసే టెక్నికల్, సెక్యూరిటీ అప్‌డేట్‌లు విండోస్ 7, 8 వెర్షన్‌లలో అప్‌డేట్ కావని తెలిపింది. దీంతోపాటు ఫిబ్రవరి 7 నుంచి మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ 109 బ్రౌజర్, గూగుల్ క్రోమ్‌లు కూడా ఈ ఓఎస్‌లలో పనిచేయవని మైక్రోసాఫ్ట్ స్పష్టం చేసింది. యూజర్లకు కొత్త సాంకేతికతను, మెరుగైన భద్రతను అందించాలనే ఉద్దేశంతో వాటికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. "ప్రస్తుతం మనం ఉపయోగించే కంప్యూటర్లు ఎంతో వేగవంతమైనవి, శక్తివంతమైనవి. వాటిలో చాలా వరకు విండోస్ 11 ఓఎస్‌తోనే వస్తున్నాయి. పాత కంప్యూటర్లలోని హార్డ్‌వేర్ ఫీచర్లు విండోస్ 10, 11 ఓఎస్‌లను సపోర్ట్ చేయవు. కాబట్టి యూజర్లు తప్పక తమ కంప్యూటర్లతో పాటు ఓఎస్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సి ఉంటుంది" అని మైక్రోసాఫ్ట్ సపోర్ట్ పేజీలో పేర్కొంది. మైక్రోసాఫ్ట్ 2021లో విండోస్ 11 ఓఎస్‌ను విడుదల చేసింది. యూజర్లు ఈ వెర్షన్‌కు అప్‌గ్రేడ్ కావాలని అప్పట్లో సూచించింది. అయితే, ఈ ఓఎస్‌ను ఉపయోగించేందుకు 64 బిట్ సిస్టమ్, 4 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్, 1జీహెచ్‌జెడ్ డ్యూయల్ కోర్ ప్రాసెసర్ వంటి కనీస ఫీచర్లతో కంప్యూటర్ పనిచేస్తుండాలని తెలిపింది.

సలహాలు



## ఇకపై ఆధార్ అడ్రస్ అప్‌డేట్ మరింత సులువు

ఆధార్ కార్డ్‌లోని అడ్రస్ అప్‌డేట్ కష్టాలకు చెక్ పడనుంది. దీనికి సంబంధించి యూఐడీఏఐ కొత్త నిబంధనను రూపొందించింది. నివాసితులు తమ కుటుంబ పెద్దల సమ్మతితో ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డ్‌లో వారి చిరునామాను అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని కల్పించింది. కుటుంబ పెద్దతో సంబంధాన్ని చూపించే ఏదైనా పత్రాన్ని సమర్పించి అడ్రస్ అప్‌డేట్ చేసుకోవచ్చని యూఐడీఏఐ తెలిపింది. మీ అడ్రస్‌ను అప్‌డేట్ చేయడానికి మీరు రేషన్ కార్డ్, మార్క్‌షీట్, వివాహ ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ మొదలైనవి పత్రాలుగా ఉపయోగించవచ్చు. ఈ పత్రాలపై కుటుంబ పెద్ద, రిలేషన్ రాయాలి. ఈ పత్రాలు లేని వారు కుటుంబ పెద్ద సూచించిన ఫార్మాట్‌లో ఇచ్చిన డిక్లరేషన్‌ను కూడా సమర్పించవచ్చని యూఐడీఏఐ సూచించింది.

## గాడ్జెట్స్



లెనోవో ల్యాప్‌ట్యాప్ 15.6 ఇంచుల డిస్‌ప్లేతో లభిస్తుంది. ఈ ల్యాప్‌ట్యాప్ 11వ తరానికి చెందినది. ఇది 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్ఎస్‌డీ మెమెరీతో అందుబాటులోకి వస్తుంది. ఈ ల్యాప్‌ట్యాప్ ప్రస్తుతం 41 శాతం తగ్గింపుతో లభిస్తుంది.



ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా అదిరిపోయే స్పెసిఫికేషన్లతో ప్రీమియమ్ వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్‌ను లాంచ్ చేసింది. మెటా క్వేస్ట్ ప్రో పేరుతో ఈ వీఆర్ హెడ్‌సెట్‌ను మెటా కనెక్ట్ విడుదల చేసింది. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఈ హెడ్‌సెట్‌ను ఆవిష్కరించారు.

అమెజాన్‌లో ఈ 43 ఇంచుల 4K రెజల్యూషన్ డిస్‌ప్లే టీవీ ధర రూ.28,999గా ఉంది. ఆండ్రాయిడ్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్, డాల్బీ ఆడియోకు సపోర్ట్ చేసే 24 వాట్ల స్పీకర్లను ఈ వన్‌ప్లస్ 43వై1ఎస్ టీవీ కలిగి ఉంది.




పాపులర్ మొబైల్ బ్రాండ్ మోటోరోలా నుంచి తక్కువ ధరలో మరో 4జీ స్మార్ట్‌ఫోన్ రానుంది. ఈ విషయాన్ని మోటోరోలా వెల్లడించింది. గతంలో గ్లోబల్ మార్కెట్‌లో లాంచ్ చేసిన ఈ మొబైల్‌ను ఇప్పుడు భారత్‌కు తీసుకొస్తోంది. రెండు కలర్ ఆప్షన్‌లలో అందుబాటులోకి రానుంది. మీడియాటెక్ హీలియో ప్రాసెసర్, 5000mAh బ్యాటరీతో వస్తుంది.





లావా బ్లేజ్ 5జి ధర రూ. 10,999 అయితే లాంచింగ్ ఆఫర్ కింద రూ. 9,999కి కొనుగోలు చేసే అవకాశం అందిస్తుంది. గ్లాస్ బ్లూ, గ్లాస్ గ్రీన్ కలర్స్‌లో అందించారు.



కాలంతో పాటే ఈ ఎయిర్ పోడ్స్ కూడా అప్‌గ్రేడ్ అవుతూ వచ్చాయి. మెల్లగా ప్రపంచంలో అత్యంత పేరెన్నికగన్న ఇయర్ ఫోన్స్‌గా ఎయిర్‌పోడ్స్ నిలిచాయి. యాపిల్ ఎయిర్ పోడ్స్ అనంతరం ఈ తరహా టెక్నాలజీతో ఎన్నో ఎయిర్ బడ్స్ వచ్చాయి. కానీ యాపిల్ ఎప్పటికీ యాపిలే. తాజాగా ఎయిర్ పోడ్స్ ప్రో పేరిట సరికొత్త ఇయర్ బడ్స్‌ను యాపిల్ అందుబాటులోకి తీసుకువచ్చింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

నిరుద్యోగంపై కేంద్రం, మహారాష్ట్రలో బిజెపి పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు కోరే హక్కు నిరుద్యోగులకు ఉంది. నిరుద్యోగం కారణంగా యువకులకు వధువులు దొరకడం లేదు.
–శరద్ పవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత





# దేశంలో పరిశోధకుల కొరత రాష్ట్రాలు నిధులు సమకూర్చాలి

భారత్‌లో పరిశోధకుల సంఖ్య మితంగా ఉందని ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ అన్నారు. మిలియన్ మందికి 255 మంది పరిశోధకులు మాత్రమే ఉన్నారని, ఈ రంగంలో దేశం పోటీగా ఉండటానికి పరిశోధన, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చాలని ఆయన కోరారు. పరిశోధనలను ఆర్థిక వృద్ధికి అనుసంధానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ శాస్త్రీయ సమాజాన్ని కోరినట్లుగా, జాతీయ పరిశోధన, అభివృద్ధి వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వాల వాటా కేవలం 6.4 శాతం మాత్రమేనని సూద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వాటా 45.4 శాతం కాగా, పరిశోధన, అభివృద్ధికి భారతదేశం వెచ్చించిన రూ.45,000 కోట్లలో పరిశ్రమ 36.8 శాతాన్ని అందించిందని నాగపూర్‌లో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా ఆయన అన్నారు. 138 దేశాల గ్లోబల్ నాలెడ్జ్ ఇండెక్స్ 2020 (జీకేఐ)లో భారతదేశం 75వ స్థానంలో ఉందని, 44.4 జీకేఐ స్కోర్‌ను కలిగి ఉందని, ఇది ప్రపంచ సగటు 46.7కి దిగువన ఉందని సూద్ చెప్పారు. అమెరికాలో మిలియన్‌కు 4,245 మంది పరిశోధకులున్నారని చెప్పారు. దక్షిణ కొరియా నిష్పత్తి మిలియన్‌కు 7,498, యుకెలో మిలియన్‌కు 4,341, జపాన్‌లో మిలియన్‌కు 5,304 అని ఆయన అన్నారు. 77,000 స్టార్టప్‌లతో భారతదేశం స్టార్టప్‌ల కోసం మూడవ అతిపెద్ద పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని సూద్ చెప్పారు. అయితే, కేవలం 3,000 డీప్ టెక్ స్టార్టప్‌లు మాత్రమే ఉన్నాయని అన్నారు.

దర్యాప్తు

## కంఝవాలా కేసులో నిందితుల కోసం గాలింపు

ఓ మహిళను కారు ఢీకొట్టి ఆమెను 12 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన కంఝవాలా కేసులో నిందితులను రక్షించేందుకు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తుల కోసం గాలిస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు గురువారం తెలిపారు. కేసు దర్యాప్తులో పద్దెనిమిది బృందాలు పనిచేస్తున్నాయని, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



అందరి బాధ్యత

## జల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం: మోదీ

నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని మోదీ గురువారం నొక్కి చెప్పారు. ప్రజలు ప్రచారంతో సంబంధం కలిగి ఉన్నప్పుడు, వారు పని తీవ్రతను కూడా తెలుసుకుంటారు. భోపాల్‌లో జరిగిన రాష్ట్రాల నీటి మంత్రుల మొదటి జాతీయ సదస్సులో మోదీ తన వర్చువల్ ప్రసంగంలో అన్నారు.



అప్రమత్తం

## మంచుతో అమిత్‌షా విమానం మళ్లింపు

దట్టమైన పొగమంచు కారణంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమానం బుధవారం రాత్రి అగర్తలలోని మహారాజా బీర్ బిక్రమ్ విమానాశ్రయంలో ల్యాండ్ కాలేదని అధికారులు తెలిపారు. విమానాన్ని గౌహతిలోని లోక్‌ప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించినట్లు ఏటీసీ వర్గాలు తెలిపాయి. బుధవారం రాత్రి షా అగర్తలాకు చేరుకోవాల్సి ఉంది.

సహకారం

## మోదీతో సత్య నాదెళ్ల భేటి సమ్మిళిత ఆర్థికాభివృద్ధిపై చర్చ



మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సత్య నాదెళ్ల గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. డిజిటలైజేషన్ ద్వారా జరుగుతున్న సుస్థిర, సమ్మిళిత ఆర్థికాభివృద్ధి గురించి చర్చించారు. ఈ వివరాలను సత్య నాదెళ్ల ట్విటర్‌లో తెలిపారు. సమావేశం పట్ల సత్య నాదెళ్ల సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ పరివర్తన ద్వారా సుస్థిర, సమ్మిళిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడం స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. డిజిటల్ ఇండియా విజన్ సాకారమయ్యేందుకు సహకరించడానికి, ప్రపంచానికి దివిటీగా నిలిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

టెక్‌లో అలజడి

## అమెజాన్ నుంచి 18 వేల మందికి ఉద్వాసన

దిగ్గజ ఈ-కామర్స్ కంపెనీలు లేఆఫ్, మూసివేతలకు గురికావడంతో ఆ ప్రభావం అమెజాన్‌పై పడడంతో ఉద్యోగుల భారీ తొలగింపునకు రంగం సిద్ధమైంది. 18 వేల మందికి పైగా ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నట్లు అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ అధికారికంగా ప్రకటించారు. అంటే, ముందుగా అనుకున్నదానికంటే 70 శాతం ఎక్కువ ఉద్యోగాల్లో కోత పడుతోంది. నవంబర్‌లో ఏర్పడిన కంపెనీ ఆర్థిక అనిశ్చితి కొనసాగుతున్నందున 2023లో శ్రామికశక్తిపై ఎక్కువ తొలగింపులు జరుగుతాయని తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> ప్రతి చిన్నారికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. ప్రస్తుతం 16 నుంచి 19 ఏళ్ల మధ్య వయసులో ఉన్న సగం మంది యువత గణితాన్ని పాఠ్యాంశంగా ఎంచుకోవడం లేదు -రుషి సునాక్, బ్రిటన్ ప్రధాని






LISTEN

నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు తమ సైనికులు చేసిన ఫోన్లు వారి అనుపానాలను ఉక్రెయిన్‌కు పట్టించాయని రష్యా అభిప్రాయపడింది.

# అట్లాంటిక్, మెడ్‌లో శిక్షణకు క్షిపణి నౌక

## దేశ రక్షణకు ఈ ఆయుధాలు సరి: పుతిన్

అట్లాంటిక్, హిందూ మహాసముద్రాలు, మధ్యధరా ప్రాంతాలకు శిక్షణ మిషన్‌లో కొత్త హైపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులతో సాయుధమైన యుద్ధనౌకను బుధవారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పంపించారు. రష్యాకు ఎదురయ్యే ఎటువంటి బెదిరింపుల నుంచైనా ఇటువంటి శక్తిమంతమైన ఆయుధాలు రక్షించగలవని, దేశ జాతీయ ప్రయోజనాలను నిర్ధారించడంలో సహాయపడతాయని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానని పుతిన్ రష్యన్ వార్తా ఏజెన్సీలను ఉటంకిస్తూ చెప్పారు. 'మేము మా సాయుధ దళాల పోరాట సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం కొనసాగిస్తా'మని పుతిన్ అన్నారు. ఓడలోని జిర్కాన్ క్షిపణి వ్యవస్థకు సమానమైనది లేదు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మిషన్ ప్రారంభోత్సవంలో పుతిన్, రక్షణ మంత్రి సెర్గీ షోయిగు పాల్గొన్నారు. మిషన్ ప్రధాన దృష్టి రష్యాకు బెదిరింపులను ఎదుర్కోవడం, స్నేహపూర్వక దేశాలతో కలిసి ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి మద్దతు ఇవ్వడమే లక్ష్యమని షోయిగు చెప్పారు. వ్యాయామాలలో హైపర్సోనిక్ ఆయుధాలు, దీర్ఘశ్రేణి క్రూయిజ్ క్షిపణులను మోహరించడంపై సిబ్బందికి శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. జిర్కాన్ క్షిపణులు ఏదైనా ఆధునిక లేదా భవిష్యత్ వైమానిక రక్షణను అధిగమించగలవని, సముద్రం, భూమిపై శత్రువుపై ఖచ్చితమైన శక్తిమంతమైన దాడులను అందించగలవని షోయిగు చెప్పారు. హైపర్సోనిక్ ఆయుధాలపై అమెరికా కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ నివేదిక ప్రకారం రష్యన్,చైనీస్ హైపర్సోనిక్ క్షిపణులు అణు వార్‌హెడ్‌లతో ఉపయోగించేలా రూపొందించబడ్డాయి. 10 నెలలకు పైగా పోరాటంలో ఉక్రెయిన్ మైదానంలో రష్యా రష్యా అవమానకరమైన ఎదురుదెబ్బలను ఎదుర్కొంది. న్యూ ఇయర్ సందర్భంగా ఉక్రెయిన్ దళాలు జరిపిన దాగుల్లో 89 మంది సైనికులు మరణించారని మాస్కో చెప్పిన తరువాత ఇటీవలి రోజుల్లో రష్యన్ మిలిటరీ హైకమాండ్ ప్రత్యేక విమర్శలకు గురైంది.

ఆందోళన

### జంట బాంబు పేలుళ్లకు 19 మంది మృతి

సెంట్రల్ సోమాలియాలో జంట కారు బాంబు పేలుళ్లలో 19 మంది మరణించారు. హిరాన్‌లోని మహాస అనే పట్టణంలో పేలుడు పదార్థాలతో నిండిన రెండు కార్లను ఏకకాలంలో పేల్చివేశారు. ఇక్కడ అల్ ఖైదా సంబంధిత మిలిటెంట్ గ్రూపుపై గత ఏడాది పెద్ద దాడి జరిగింది.



### ప్రిన్స్ హ్యారీస్ బుక్‌లో అన్నతో విభేదాలు

బ్రిటన్ ప్రిన్స్ హ్యారీ తన కొత్త పుస్తకంలో 2019లో జరిగిన వాదనలో తన అన్న ప్రిన్స్ విలియం చేత శారీరకంగా ఎలా దాడికి గురయ్యాడో వివరించినట్లు గార్డియన్ పత్రిక తెలిపింది. వార్తాపత్రిక ప్రకారం, ఈ సంఘటన కథ హ్యారీ కొత్త జ్ఞాపకం 'స్పేర్'లో కనిపిస్తుంది. ఇది బ్రిటిష్ రాజకుటుంబంలో కొనసాగుతున్న గొడవల మధ్య ఈ నెలాఖరులో విడుదల కానుంది.

### సంకీర్ణ ప్రభుత్వ పార్టీల నేతలే లక్ష్యం

మిలిటెంట్లపై కఠిన చర్యలకు మద్దతిస్తే అధికార కూటమిలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలను టార్గెట్ చేస్తామని నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) హెచ్చరించింది. అల్ ఖైదాకు టీటీపీ సన్నిహితమైనదని భావిస్తారు. ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌కి చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్), విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ)లను ఈ మేరకు హెచ్చరించింది.



> అనేక ఫిరాయింపుల వల్ల కెవిన్ మెక్‌కార్తీ మరోసారి అమెరికా హౌస్ స్పీకర్ కావాలనే ప్రయత్నంలో విఫలమయ్యారు. నాలుగో, ఐదో, ఆరోసారి రిపబ్లికన్లు కెవిన్ మెక్‌కార్తీకి బుధవారం హౌస్ స్పీకర్ పదవికి ఓటు వేయడానికి ప్రయత్నించారు. మెక్‌కార్తీకి వ్యతిరేకంగా ఓటు వేసిన 20 మందితో పాటు, ఇండియానాకు చెందిన రిపబ్లికన్ విక్టోరియా స్పార్ట్జ్ కూడా ఉన్నారు.

పెంపు

### అమెరికా వీసా రుసుము పెంపు

చట్టబద్ధమైన ఇమ్మిగ్రేషన్‌ను పర్యవేక్షించే ఏజెన్సీకి నిధులు సమకూర్చేందుకు ఉద్యోగ ఆధారిత వీసాల కోసం కంపెనీలు చెల్లించాల్సిన రుసుములను పెంచాలని జో బైడెన్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రతిపాదన ప్రకారం, హెచ్-1బీ వీసా కోసం రుసుము 470 డాలర్ల నుంచి 1,595 డాలర్లకు పెరుగుతుంది. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ 2019లో కొత్త ఫీజుల సెట్‌ను అమలు చేయడానికి ప్రయత్నించింది.

# చిత్రం



ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మరో పురస్కారాన్ని ఖాతాలో వేసుకున్నాడు. న్యూయార్క్ ఫిలిం క్రిటిక్స్ సర్కిల్ అవార్డ్స్ 2022లో ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఈ మూవీ రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు చేసింది.





**10** కళ్యాణ్‌రామ్ నటించిన 'అమిగోస్' సినిమా ఫిబ్రవరి 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మేకర్స్ ప్రకటించారు.

## సమంతను అమ్మలా రక్షించాలనుకుంటున్నా: రష్మిక మందాన

'వారిసు', 'మిషన్ మజ్ను' విడుదల సందర్భంగా రష్మిక ఓ బాలీవుడ్ మీడియాతో ముచ్చటిస్తూ తన స్నేహితురాలు సమంత గురించి స్పందించారు. సామ్ మయోసైటిస్‌తో బాధపడుతోన్న విషయం ప్రకటించే వరకూ తనకు తెలియదని చెప్పారు. "సమంత అద్భుతమైన మహిళ. ఆమె ఎంతో దయ కలిగిన, అందమైన వ్యక్తి. ఒక అమ్మలాగా తనని ఎప్పుడూ సంరక్షించాలనుకుంటున్నాను. మయోసైటిస్ గురించి ఆమె ప్రకటించిన తర్వాతనే నాక్కూడా తెలిసింది. ఎందుకంటే, అంతకు ముందు తను ఎప్పుడూ ఆ విషయం గురించి మాట్లాడిన సందర్భాల్లేవు. జీవితంలో ఎన్నో సవాళ్లతో పోరాడి నిలబడిన వ్యక్తిని ప్రతి ఒక్కరూ ఏవిధంగా అయితే స్ఫూర్తిగా భావిస్తారో అదేవిధంగా నేను కూడా ఆమె నుంచి ప్రేరణ పొందుతున్నాను. ఆమెకు అన్నివిధాలుగా మంచే జరగాలని భావిస్తున్నా" అని రష్మిక తెలిపారు.



## ఆంగ్ల మ్యాగజైన్ ఆస్కార్ జాబితాలో ఎన్టీఆర్‌కు చోటు

ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం గురించి ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో హాలీవుడ్ మ్యాగజైన్ 'వెరైటీ' ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఉత్తమ నటుడి జాబితాలో ఎన్టీఆర్ పేరు, ఉత్తమ దర్శకుడిగా రాజమౌళి 'ఆస్కార్'కు నామినేట్ అయ్యే అవకాశం ఉందని ఈ మ్యాగజైన్ జోస్యం చెప్పింది. ఈ జాబితాలో విల్ స్మిత్, హ్యూ జాక్‌మన్, ఆస్టిన్ బట్లర్ వంటి పలువురు గ్రేట్ యాక్టర్స్ కూడా ఉండటం విశేషం. ఈ జాబితాలో ఎన్టీఆర్ చోటు దక్కించుకోవడం పట్ల అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్‌కు ఆస్కార్ వచ్చే అవకాశం ఉందని గతంలోనూ ఈ పత్రిక ఓ కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 3వ టీ20 మ్యాచ్ జనవరి 7న జరగనుంది.



## ఆసియా కప్ 2023లో ఒకే గ్రూప్‌లో భారత్–పాకిస్తాన్

బీసీసీఐ కార్యదర్శి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జై షా అభిమానులకు శుభవార్త తెలిపారు. 2023 ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉన్న విషయాన్ని ప్రకటించారు. పురుషుల వన్డే ఆసియా కప్ 2023 సెప్టెంబర్‌లో జరుగుతుంది. క్వాలిఫైయింగ్ జట్టుతో పాటు భారత్–పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని జే షా గురువారం ధృవీకరించారు. మరో గ్రూప్‌లో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లు ఉంటాయని ట్వీట్ చేశారు.

### నేటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(టెస్ట్, ఉ.4.30 నుంచి)

# దంచికొట్టిన లంక బ్యాటర్లు భారత్ ముందు భారీ టార్గెట్

పుణెలోని ఎంసీఏ స్టేడియం వేదికగా భారత్–శ్రీలంక మధ్య రెండో టీ20 మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. దీంతో టీమిండియా ముందు 207 పరుగుల టార్గెట్ ఉంది. కుశాల్ మెండిస్ (52 పరుగులు), దసున్ షనక (56) ఇన్నింగ్స్‌ల ఆధారంగా శ్రీలంక భారీ స్కోర్ చేసింది. భారత కెప్టెన్ హార్దిక్ పాండ్యా టాస్ గెలిచి బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే శ్రీలంక ఓపెనర్లు అది తప్పుని నిరూపించారు. కుశాల్ మెండిస్, పాతుమ్ నిస్సాంక జోడీ వేగంగా పరుగులు చేసింది. ఒక దశలో ఆ జట్టు 8 ఓవర్లలో 80 పరుగులు చేసింది. మధ్యలో స్పిన్నర్లు రన్ రేట్‌ను ఉపయోగించుకున్నా శ్రీలంక బ్యాట్స్‌మెన్ మరింత దూకుడును అనుసరించారు. కెప్టెన్ షనక, కరుణరత్నే జోడీ చివరి 5 ఓవర్లలో 77 పరుగులు చేయడంతో జట్టు స్కోరు 200 దాటించారు. హసరంగ సున్నా వద్దే పెవిలియన్ చేరాడు. ఉమ్రాన్ మాలిక్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అంతకుముందు ఉమ్రాన్ చరిత్ అస్లాంక (37 పరుగులు) షుమ్మాన్ గిల్‌కి క్యాచ్ ఇచ్చాడు. ఉమ్రాన్ మాలిక్‌కి ఇది మూడో వికెట్. ఉమ్రాన్ 147 %ఖఝీూ% స్పీడ్ బాల్‌లో భానుక రాజపక్సే (2 పరుగులు) బౌల్డ్ అయ్యాడు. అంతకుముందు అక్షర్ పటేల్ ధనంజయ్ డిసిల్వా (3 పరుగులు) దీపక్ హుడాకు క్యాచ్ ఇచ్చాడు. పటేల్‌కి ఇది రెండో వికెట్. ఓపెనర్ పాతుమ్ నిస్సాంక (33 పరుగులు)ని కూడా అవుట్ చేశాడు. కుశాల్ మెండిస్ (52 పరుగులు) యుజువేంద్ర చాహల్‌కు బలయ్యాడు.





కుప్పంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనలను అడ్డుకోవడం అత్యంత దారుణమైన పని. ఇటువంటి సంఘటనలతో ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరిస్తున్నాను.

- కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

40 వసంతాల తెలుగుదేశం

# చీకటి జీవోపై తీవ్ర ఆగ్రహం, ప్రతులు దగ్ధం

కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెం 1ను తక్షణం రద్దు చేయాలని, చంద్రబాబుకు, జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇటువంటి ఆంక్షలు పెట్టి ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగే వారా అని ప్రశ్నించారు. కుప్పం పరిణామాలకు నిరసనగా తెలుగుదేశం శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అనుమతి లేదని అభ్యంతరాలు చెప్పడంతో ఆర్ అండ్ బి బంగ్లా వరకు కొనసాగించి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెం 1 ప్రతులను చించి దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.





## ప్రమాదకరమైన జీవో నెం1: వర్ల రామయ్య

కందుకూరు, గుంటూరు తోపులాటలను సాకుగా చూపించి జీవో నెం 1ను విడుదల చేయడం, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, దీనిని తక్షణమే సవరించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19 ద్వారా స్వేచ్ఛగా సంచరించే రాజ్యాంగం కల్పించిన హక్కును జీవో నెం 1 భంగం కల్పిస్తున్నదని ఆయన అన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని కట్టడి చేయడమే దీని ఉద్దేశ్యంగా కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ చీకటి జీవో ద్వారా రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నట్టుగా కనిపిస్తున్నదని, 1975-77 మధ్య విధించిన ఎమర్జెన్సీ సమయంలో కూడా పోలీసు చట్టం ఇంతగా కాలేదని ఆయన వివరించారు. 1930లో మహాత్మాగాంధీ దండి యాత్ర చేపట్టినప్పుడు కూడా బ్రిటీష్ వారు ఆయనను అడ్డుకోలేదని రామయ్య అన్నారు. జీవో నెం1 విడుదలైన తర్వాత జనవరి 3న రాజమహేంద్రవరంలో సీఎం జగన్ విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఎలా రోడ్డు షోలు నిర్వహించారని ఆయన ప్రశ్నించారు. కుప్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సమావేశాలకు పోలీసులు ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన నిలదీశారు. చంద్రబాబు పట్ల దురుసు ప్రవర్తించిన పోలీసులు క్షమాపణ చెప్పాలని, వీరిపై డిజిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అందరిని సమ దృష్టితో చూడాలని ప్రతిపక్షాల సభలకు కూడా తగిన భద్రత కల్పించాలని ఆయన కోరారు.

### సంక్షిప్తం

**మళ్లీ వివాదం**

గుంటూరు జిల్లా ఇప్పటంలో మరోసారి వివాదం చెలరేగి రోడ్డు విస్తరణ పనులు తిరిగి ప్రారంభం కావడంతో రీసర్వే జరిగే దాకా కూల్చివేతలుఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు

**విచారణ**

వైఎస్ వివేకా హత్యకేసులో ఎ -1 గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ ఫిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. తీర్పును సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**చార్జిషీటు**

ఏపీ న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాలలో పోస్టులపై న్యాయవాది చంద్రశేఖర్‌పై సీబిఐ చార్జిషీటును దాఖలు చేసింది. అయితే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోరాదని ఏపీ హైకోర్టు స్టే ఆదేశించింది.

### ఒమిక్రాన్

దేశంలో కొత్తగ 11 ఒమిక్రాన్ ఉపరకాలను గుర్తించారు. విదేశీ ప్రయాణికుల్లో రక్తం నమూనాల్లో ఇవి బయట పడ్డాయి. డిసెంబర్ 24 నుంచి జనవరి 3 మధ్యన విదేశాల నుంచి వచ్చిన వారిలో ఈ ఉపరకాలను గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

దీనిపై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది.



LISTEN

పీలేరు టౌన్ అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకుని జీవోనెం 1పై నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు.

అన్యాయం

## భయంతోనే జీవో నెం 1 : ఆర్ శ్రీనివాసరెడ్డి



రోడ్డుషోలు, సభల ద్వారా పెంచిన పన్నులు, చార్జీలు, దోపిడీలు, నవమోసాలు బయటపడతాయనే భయంతో జిఓఆర్టీ-01ను జగన్ రెడ్డి తీసుకొచ్చారని, ప్రజల ధన,మాన, ప్రాణాలకు రక్షణలేకుండా పోయిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డివారి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లాండ్, శ్యాండ్, వైన్, మైన్, డ్రగ్స్, రెడ్ శాండల్ లో లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు.

ఆందోళన

## కుప్పం ఘటనలపై టిడిపి శ్రేణుల తీవ్ర ఆగ్రహం

కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గుంటూరు లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వేముల కొండ శ్రీనివాస్ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రతులను దగ్ధం చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# భగ్గుమన్న 'టిడిపి' శ్రేణులు

## జీవో ప్రతుల దగ్ధం - ధర్నాలు, నిరసనలు - టిడిపి నాయకుల గృహనిర్బంధం

కుప్పం ఘటనలపై రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనలకు లభిస్తున్న అద్భుత స్పందన, లోకేష్ యువగళం పాదయాత్రలను అడ్డుకునేందుకే ప్రభుత్వం చీకటి జీవోలను తీసుకు వచ్చిందని పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఆరోపించారు. నిర్బంధం అధికమైతే ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, కుప్పంలో చంద్రబాబు పర్యటనను ఆంక్షలతో అడ్డుకోవటాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో టిడిపి శ్రేణులు నిరసనలు వ్యక్తం చేశాయి. పలుచోట్ల ర్యాలీలు, ధర్నా లు నిర్వహించి జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులను పోలీసులు ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. మరికొందరిని గృహనిర్బంధం చేశారు. మాజీమంత్రి నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, యరపతినేని శ్రీనివాసరావులతో పాటు విజయవాడలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం, గృహనిర్బంధం చేయటం వంటి చర్యల ద్వారా నిలువరించారు. మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయాన్ని పోలీసులు దిగ్బంధనం చేశారు. కార్యాలయం నిరసనలు వ్యక్తం చేయకుండా పోలీసులు మోహరించారు. దీంతో కేంద్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

### సీబీఐ విచారణ జరిపించాలి

తొక్కిసలాట ఘటనలపై సీబీఐతో విచారణ జరిపించాలి. జగన్ ఒక ఫెయిల్యూర్ సిఎం. ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతున్నారు. ఓటమి భయంతో కొత్త నాటకాలు ఆడుతున్నారు.



బోండా ఉమామహేశ్వరరావు



### ప్రజలకోసమే చంద్రబాబు అవస్థలు పడుతున్నారు

చంద్రబాబును చూస్తే జాలేస్తుంది. కుప్పం ఎమ్మెల్యేని అక్కడ పర్యటించవద్దంటారా? ప్రజలను రక్షించటానికే చంద్రబాబు అవస్థలు పడుతున్నారు. వైసీపీ కార్యకర్తలు తగ్గుతుంటే ఆ కండువాలు పోలీసులు కప్పుకుంటున్నారు.

జేసీ ప్రభాకర్ రెడ్డి



### వైసీపీ తొత్తులుగా మారారు

పోలీసులు వైసీపీ తొత్తులుగా మారారు. టిడిపి కార్యకర్తలను దారుణంగా కొట్టారు. తిరిగి మాపైనే కేసులు పెట్టారు. మహిళలను బలవంతంగా లాగిపడేసారు.

అమర్నాథ్ రెడ్డి

### ప్రతిపక్షాలతో ఆడుకుంటున్నారు

చీకటి జీవోలతో ముఖ్యమంత్రి ప్రతిపక్షాలతో ఆడుకుంటున్నారు. కుట్ర పూరితంగానే చంద్రబాబు పర్యటనలలో అలజడి సృష్టిస్తున్నారు. స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. జీవో నంబరు 1ని తక్షణమే ఉపసంహరించాలి.



నక్కా ఆనందబాబు

### రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారా?

జగన్ బ్రిటీష్ పాలనను గుర్తుకు తెస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. చంద్రబాబును అడ్డుకోవాలని ప్రయత్నించటం జగన్ కుటిల రాజకీయాలకు నిదర్శనం. జగన్‌పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.



కళా వెంకటరావు



### చీకటి రోజు

కుప్పం ఘటన ప్రజాస్వామ్యానికి చీకటి రోజు. తన సొంత నియోజకవర్గంలో పర్యటించటానికి ఎమ్మెల్యేను అనుమతి కావాలా? ప్రజాస్వామ్యం గొంతు నొక్కటానికే జగన్ చీకటి జీవోలు తీసుకు వచ్చారు. జగన్‌లో ఓటమి భయం వుండటానికి ఈ చీకటి జీవోలే నిదర్శనం

కె రామ్మోహన్ నాయుడు



### బ్రిటిష్ పాలనే మేలు

చంద్రబాబు సభకు, లోకేష్ యువగళం అడ్డుకునేందుకే ఈ చీకటి జీవోలు తెచ్చారు. పోలీసులు మనసు చంపుకొని పనిచేస్తున్నారు. వ్యవస్థలను కాపాడటానికి ఒక్క పోలీసు వెంకటస్వామి చాలు. బ్రిటీష్ వారికంటే దారుణంగా జగన్ పాలన వుంది.

దేవినేని ఉమామహేశ్వరరావు

### రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతున్నది. చంద్రబాబును అడ్డుకోవటం దుర్మార్గం. దాడులు చేస్తే ప్రతిదాడులు తప్పవు



ఎం ఎస్ రాజు

### నియంత పాలన

రాష్ట్రంలో నియంత పాలన సాగుతున్నది. ఇష్టారీతిన పోలీసు ఆంక్షల పర్వం కొనసాగుతోంది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ధి చేకూర్చేందుకే చీకటి జీవోలు జారీ చేస్తున్నారు. టిడిపి శ్రేణులపై లాఠీ ఛార్జీకి పాల్పడటం వైసీపీ ప్రభుత్వ దుర్మార్గానికి పరాకాష్ట



బీద రవిచంద్ర



### ఓర్వలేకనే

చంద్రబాబుకు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే జగన్ తొక్కిసలాట సృష్టించారు. లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు సభలు అడ్డుకునేందుకు కుట్ర పన్నారు. ప్రభుత్వమే ఈ హత్యలు చేయిస్తోంది. జగన్ మానసిక స్థితి దెబ్బతిన్నది.

బుద్దా వెంకన్న

చైతన్యరథం
https://www.telugudesam.org/

# యుద్ధం చేసే శ్రేణులకు అండగా నిలబడాలి

## - చంద్రబాబు పిలుపు



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన రెండవ రోజూ విజయవంతంగా కొనసాగింది. కార్యకర్తలపై లాఠీ చార్జి, మహిళలను ఈడ్చివేయటం, చంద్రబాబు వద్దకు వెళ్లకుండా ఆంక్షలు విధించడంతో పార్టీ శ్రేణుల్లో మరింత కసి పెరిగింది. రోడ్ షోకు అనుమతి ఇవ్వకపోవడంతో చంద్రబాబు సైతం కార్యకర్తల సమావేశ ప్రాంగణం వరకు కాలినడకనే నడచుకుంటూ వెళ్లారు. వేలాదిమంది చంద్రబాబును అనుసరించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలతో



సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీసు లాఠీచార్జిలో గాయపడిన కార్యకర్తలను స్వయంగా వెళ్లి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.



### కేసుల రుచి మరిగాడు

ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షాలపై కేసుల రుచి మరిగారని చంద్రబాబు విమర్శించారు. కేసులతో కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని భావిస్తున్నారని, అయితే అది జరగని పని ఆయనన్నారు. వైసీపీకి లేని ఆంక్షలు చట్టాలు, టిడిపి కే ఎందుకని ఆయన ప్రశ్నించారు. తప్పుడు కేసులు బనాయించే వారిపై ప్రయివేటు కేసులు పెడతామని చెప్పారు.

### అండగా నిలవాలి

జగన్ లాంటి సైకోలతో యుద్ధం చేసే కార్యకర్తలకు అండగా నిలవాలంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీలోనే జగన్‌పై వ్యతిరేకత పెరుగుతుందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో జగన్‌లో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయింది అని చంద్రబాబు చెప్పారు.






### చైతన్యరథాన్ని తీసుకెళ్తారా?

తాను గత నలభై ఏళ్లుగా ఉపయోగిస్తున్న చైతన్యరథాన్ని ఎందుకు సీజ్ చేశారో చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. దానిని నడిపే తన సొంత సిబ్బందిపై కేసులు పెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధమైన కేసులతో పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు.

### మీకు మనస్సాక్షి లేదా?

మీకు మనస్సాక్షి లేదా? అని చంద్రబాబు పోలీసులను ప్రశ్నిందారు. తనకు పోలీసు వ్యవస్థపై అచంచల విశ్వాసం, గౌరవం వున్నదని ఆయన పేర్కొన్నారు. కొంతమంది పోలీసులు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని చెప్పారు. నిజం ఏనాటికైనా బయటపడక మానదన్నారు. అదేవిధంగా కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు మితిమీరి ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం ముందు వారి ఆటలు, నాటకాలు సాగవన్నారు. అటువంటి వారందరినీ ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు.







### కుట్ర చేస్తున్నారు

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 175 మంది చనిపోయారని చంద్రబాబు వెల్లడించారు. తన సభలలో తొక్కిసలాటలు జరగటం కుట్రలో భాగమేనని ఆరోపించారు. కందుకూరు సభలో పోలీసులను ఎందుకు నియమించలేదు అని ప్రశ్నించారు. అక్కడ జరిగిన తొక్కిసలాటకు బాధ్యుడని చెప్పి నియోజకవర్గ ఇంఛార్జిని అరెస్ట్ చేయటం ఏమిటన్నారు? అదేవిధంగా పేద ప్రజలకు సేవ చేయటానికి వచ్చిన ఎన్ఆర్ఐపై కేసు పెడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు సిగ్గనిపించటం లేదా? అన్నారు. కొంతమంది ఐఏఎస్, ఐపిఎస్‌లు చట్టప్రకారం నడుచుకోవడం లేదని, అటువంటి వారంతా కాలగర్భంలో కలిసి పోతారని చెప్పారు. ముఖ్యమంత్రి అందరితో నేరాలు చేయించి, తనతో పాటు జైలుకు తీసుకెళతారు అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలుపై జాతీయ మానవహక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్‌ల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు చంద్రబాబు తెలిపారు.